తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 187
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 07-02-2024

జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన
జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
email: jayabherinews@
gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

JB TV
జయభేరి

## జయభేరి అక్షర తూటా

ఎవ్వరి భాష వారిదే..
తిట్ల భాషతో తెలంగాణ రాజకీయం..

నోరు జారిన బాల్క సుమన్...
వెనువెంటనే సీఎం రేవంత్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు
చేసిన దాసోజు శ్రవణ్...

మొత్తానికి బి ఆర్ ఎస్ నేతలకు ఫ్రస్టేషన్ మొదలైంది...

ఈ తిట్ల పురాణంతో తెలంగాణ ప్రజలు రాజకీయ
నాయకులు అంటేనే నవ్వుకుంటున్నారట...

ఛి.. ఛి.. వీళ్ళ తీరేమో
తెల్ల బట్టలు

నో రేమో మురికి కుంటలు...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



# ఢిల్లీ లో మహా ధర్నా

- ధర్నాలో పాల్గొన్న ఖమ్మం బీసి యువజన సంగం నాయకులు
- బి.సి. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి
- బీ.సీ.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలి
- జనగణనలో కులగణన చేయాలి అని డిమాండ్
- పార్లమెంట్ వద్ద భారీ ధర్నా
- దద్దరిల్లిన జంతర్ మంతర్

**జయభేరి, ఖమ్మం :**

కేంద్రం ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ముఖ్య అతిదిగా పాల్గొన్న ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీల ఉద్యమానికి బీసీ ఉద్యోగులు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు ఐకమత్యంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. దేశ జనాభాలో 56 శాతం జనాభా గల బీసీలు కులాల పేరు మీద విడిపోవడం వలన న్యాయమైన డిమాండ్లు సాధించలేకపోతున్నారు. బీసీలలో భావధ్యనం భానిస ఆలోచన విధానం పోవాలన్నారు. బీసీలు తెగించిన పోరాడకపోతే భానిస బ్రతుకులు, బిక్షపు బ్రతుకులు బ్రతక వలసి వస్తుందాని హెచ్చరించారు. 75 సంవత్సరాల తరువాత రాజ్యాంగ బద్దమైన హక్కులు కల్పించకపోతే ఇదేమి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. బీసీ కోటా క్రింద ఉద్యోగాలు వచ్చాయి. ఈ కులాల నుంచి వచ్చినందున ఈ కులాల అభివృద్ధి కోసం పోరాడే సాంఘిక బాధ్యత భుజాన వేసుకోవాలని పిలుపు నిచ్చారు. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవు. రాజ్యాంగ బద్దమైన మండల్ కమీషన్ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్దమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి సి ఉద్యోగులకు


# తెలంగాణ భవన్ కు కేసీఆర్



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 6**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తొలిసారిగా తెలంగాణ భవన్కు వచ్చారు. ఆయనకు పార్టీ శ్రేణులు, నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ మధ్య కాలంలో ఆయన కాలికి సర్జరీ కూడా జరిగింది. అన్నింటినీ అధిగమించి తొలిసారిగా తెలంగాణ భవన్కు రావడంపై శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ భవన్కు వచ్చిన కేసీఆర్... కృష్ణా నది పరివాహక ప్రాంత నేతలతో సమావేశం అయ్యారు. అక్రమంగా కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. దీనిపై నేతలతో మాట్లాడి పోరాట

మిగతా 2 లో



# అందెశ్రీ పాటకు అందలం

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 6:**

జయ జయహే తెలంగాణ.. జనని జయకేతనం.. ముక్కోటి గొంతుకలు ఒక్కటైన జనచేతనం.. తెలంగాణ ఉద్యమ సమయంలో అందరిని ఏకం చేసిన పాట ఇది. జనాలలో తెలంగాణ ఉద్యమ కాంక్షను జ్వలింప చేసిన పాట ఇది. అంతటి ఉద్యమ సమయంలో తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ పాటను వినిపించేవారు. ఉద్యమం జరుగుతున్నప్పుడు పలు వేదికల లో కేసీఆర్ ఈ పాటను ఆలపించేవారు. కానీ తర్వాత ఏం జరిగిందో తెలియదు.. తెలంగాణ ఏర్పాటైన తర్వాత ఈ గేయం రాష్ట్ర గేయం అవుతుందని అందరూ

మిగతా 2 లో

# గద్దర్ మా వాడే...

## క్రెడిట్ పాట్లలో గులాబీ దళం



**జయభేరి, అదిలాబాద్, ఫిబ్రవరి 6:**

ప్రజా యుద్దనౌక గద్దర్ను గుర్తిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆయనకు సంగారెడ్డి జిల్లాలోని తెల్లాపూర్లో విగ్రహ ఏర్పాటుకు భూమి కేటాయించిన సంగతి తెలిసిందే. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నంది అవార్డులకు గద్దర్ పేరు పెడుతామని ప్రకటించారు. ఈ క్రమంలోనే గద్దర్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ క్రెడిట్ తీసుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. దీంతో గద్దర్ మా వాడే అంటూ క్రెడిట్ పాలిటిక్స్కు తెరలేపినట్లు కన్పిస్తుంది.గద్దర్ చనిపోక ముందు గత సీఎం కేసీఆర్ను కలిసేందకు రెండు సార్లు ప్రయత్నించారని, అయిన కేసీఆర్ పర్మిషన్ ఇవ్వకుండా 3 గంటలు ప్రగతి భవన్ గేటు ముందు ఎండలోనే కూర్చోబెట్టి అవమానించారని ఆరోపణలు వచ్చాయి. మరోవైపు గద్దర్కు కాంగ్రెస్ పార్టీ అప్పటి నుంచి సన్నిహితంగానే ఉంది. గద్దర్ చనిపోయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గద్దర్ కుటుంబానికి అండగా నిలిచారు. అప్పటి ప్రభుత్వం సైతం గద్దర్ అంత్యక్రియలు

మిగతా 4 లో

# సీబీఎస్ఈ హాల్ టిక్కెట్లు విడుదల



**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:**

సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్షలకు సంబంధించిన హాల్టికెట్లను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విడుదల చేసింది. అధికారిక వెబ్సైట్లో హాల్టికెట్లను అందుబాటులో ఉంచింది. సంబంధిత పాఠశాలల యాజమాన్యాలు వెబ్సైట్ నుంచి హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. యూజర్ ఐడీ, పాస్వర్డ్, ఇతర వివరాలను నమోదుచేసి హాల్టికెట్లు

మిగతా 2 లో



# వై నాట్ 17 అంటున్న బీజేపీ

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 6:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను సాధించడమే బీజేపీ లక్ష్యమని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ జోస్యం చెప్పారు. హైదరాబాద్ తమ జాగీరని ఎంఐఎం భావిస్తోందని, పాతబస్తీలోని హిందువులంతా ఓటు బ్యాంకుగా మారి బీజేపీని గెలిపించబోతున్నారని చెప్పారు. కరీంనగర్ లోని 48వ డివిజన్ లోని బ్రాహ్మణవాడలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం 58వ డివిజన్ లో ఎంపీ లాడ్స్ నిధులకు సంబంధించి రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యంగా పనిచేస్తోంది. ఇప్పటి వరకు హైదరాబాద్

మిగతా 4 లో

# మెదక్ లోకసభ సీటుపై మైనంపల్లి కన్ను



**జయభేరి, మెదక్, ఫిబ్రవరి 6:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే గా పోటీచేసి ఓడిపోయిన మైనంపల్లి హనుమంత రావు, ప్రస్తుతం ఏ పదవిలో లేకపోవటం, మెదక్ లోక్ సభ నియోజకవర్గం నుండి కూడా కాంగ్రెస్ పార్టీ కి బలమయిన అభ్యర్థి లేకపోవటంతో ఆయన లోక్సభ టిక్కెట్పై కన్నేసినట్టు ప్రచారం జరుగుతోంది. మెదక్ లోక్ సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోనే అత్యంత బలంగా ఉన్న నియోజకవర్గంగా గుర్తింపు ఉంది. ఈ లోక్ సభ నియోజక వర్గం పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ ల లో, గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఆరు సెగ్మెంట్ లో గెలిచింది.బిఆర్ఎస్ కోల్పోయిన మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్ కూడా మైనంపల్లి కుమారుడు గెలవటం, మైనంపల్లికు ఈ నియోజకవర్గంలో ఉన్న పట్టును తెలియజేస్తుందని కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు. మెదక్ నుండి పోటీచేయాలంటే బీఆర్ఎస్ నుండి కేసీఆర్, హరీష్ రావు ని ఎదుర్కొనే దమ్మున్న నాయకుడు తానే అని నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్తో పాటు మాజీ మంత్రి హరీష్ రావు, ఇతర హేమాహేమీలు కూడా లోక్సభ నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యేలుగా ఉండటం వలన వారిని ఎదుర్కొనే

మిగతా 2 లో




# 60 గ్రూప్1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి

**జయభేరి, హైదరాబాద్ ఫిబ్రవరి 6**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరో 60 గ్రూప్1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 503 గ్రూప్1 పోస్టుల భర్తీకి గానూ గతేడాది జూన్ 11వ తేదీన టీఎస్పీఎస్సీ ప్రిలిమ్స్ నిర్వహించిన సంగతి తెలిసిందే. కోర్టు ఈ పరీక్షను రద్దు చేసింది. ఈ పరీక్ష కోసం 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 2,32,457 మంది అభ్యర్థులు హాజరయ్యారు.



# మాదాపూర్ లో చిట్టీ ల పేరుతో మోసం.. 200 కోట్లు వసూలు

**జయభేరి, హైదరాబాద్:**

మాదాపూర్ లో చిట్టీల భాగోతం బయటపడింది. సమత మూర్తి చిట్ ఫండ్ ఫండ్ పేరు తో భారీ మోసం జరిగింది. వందల సంఖ్యలో బాధితులు వున్నారు. వారంతా రెండు నెలల క్రితం మాదాపూర్ పీస్ లో ఫిర్యాదు చేసినా, కేసు నమోదు కాలేదు. చివరకు బాధితులు సైబరాబాద్ సీపీ ని ఆశ్రయించడం తో కదిలిన పోలీసులు, వెంటనే నిందితులను అరెస్ట్ చేసారు. శ్రీనివాస్, రాకేష్, గణేష్ జ్యోతి అనే వారి పై కేసులు నమోదు చేసారు. శ్రీనివాస్, రాకేష్ ని అదుపులో కి తీసుకున్న పోలీసులు, మరో ఇద్దరు గణేష్, జ్యోతి పరారి లో ఉన్నట్లు సమాచారం.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఢిల్లీ లో మహా ధర్నా

ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర ప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం బిసి ఉద్యోగుల సంఖ్య లేకపోతే బీ సి లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిపార్సులున్నాయి. ప్రమోషన్లలలో రిజర్వేషన్లు పెట్టడానికి ఎలాంటి అవరోధాలు లేవన్నారు..

కేంద్రస్థాయి ఉద్యోగాలలో 54 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటే బి సి ఉద్యోగులు కేవలం 7 లక్షల 50 వేల మంది మాత్రమే ఉన్నారు. దేశ జనాభా లో 56 శాతం ఉన్న బి.సిలకు 14 శాతం ప్రాతినిధ్యం మాత్రమే ఉంది. 74 సం.!! రాల తర్వాత కూడా బి.సిలకు న్యాయం జరగడం లేదు. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వరంగ సంస్థలు, కార్పోరేషన్లు, బ్యాంకింగ్, రక్షణ రంగం నుండి మొదలుకొని రాష్ట్రపతి, ప్రధానమంత్రి కార్యాలయాల వరకు బి సీ లకు ప్రాతినిథ్యం లేదు. బి సి ఉద్యోగులు అటెండర్లు, వాచ్ మెన్లు గానే మిగిలిపోతూ, గెజిటెడ్ అధికారి కాకుండానే పదవి విరమణ చేస్తున్నారు. మండల్ కమీషన్ సిఫార్సు ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలలో 27% బి సి రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన 28 సంవత్సరాల తరువాత కూడా బి.సి ఉద్యోగుల శాతం పెరుగక పోవడం శోచనీయం. ఉద్యోగుల సంఖ్య 14 శాతం దాటకపోవడం బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం వల్లనే ఇంత అన్యాయం జరుగుతుందన్నారు. విద్యా, ఉద్యోగ నియామకాలలో బి.సి రిజర్వేషన్ల పై క్రిమిలేయర్ నిబంధన విధించిన తీరు బి.సి ల పై వివక్ష, చిన్న చూపు చూస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తుంది. ఆరు రిజర్వేషన్ల వర్గాలు ఎస్సి/ ఎస్టీ/ వికలాంగులు మహిళ రిజర్వేషన్లకు లేని క్రిమిలేయర్ బి.సి.ల కే ఎందుకు విధించారు? రిజర్వేషన్ల లక్ష్యం ఆర్థికాభివృద్ధి కాదు. పాలన లో బి.సి. లకు భాగస్వామ్యం కల్పించడం ఒకటైతే: రిజర్వేషన్ల ద్వారా చదువు, ఉద్యోగం తద్వార అధికారం లో ఈ వర్గాల సామజిక హోదా పెంచడం ఇంకొక భాగం. కాని అర్థం పర్థం లేని క్రిమిలేయర్ బి.సి. లకే ఎందుకు కల్పించడం లేదు. ఇది బి.సి ల పట్ల వివక్షత కాదా? ప్రభుత్వాలు ఇంత చిన్న విషయం లో కూడా బి.సి లకు అన్యాయం చేశారని విమర్శించారు. స్వాతంత్ర వచ్చి 76 సంవత్సరాలు గడిచిన 56% జనాభా గల బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం ఈ కులాల అభివృద్ధి జరగడం లేదు అని సామాజిక వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లు యున్నవి. కానీ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం వలన అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని 75 కోట్ల మంది బీసీలకు 2 వేల కోట్లు కేటాయించి 56 శాతం జనాభా ను అవమానించారని అన్నారు. కేంద్ర బడ్జెట్ 45 లక్షల 50 వేల కోట్లు ఉంటే 56 శాతం జనాభా గల బీసీలకు కేవలం 2 వేల కోట్లు కేటాయించారు. ఇది ఏ మూలకు సరిపోతుంది ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన మండల్ కమిషన్ బిసి అభివృద్ధికి 40 సిఫార్సులు చేస్తే అందులో ఆర్థికాభివృద్ధికి 16 సిఫార్సులు చేశారు. కానీ ఇంతవరకు ఒక్క సిఫార్సు కూడా అమలు చేయలేదు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్లు పెట్టారు వీటికి అనుబంధంగా ఆర్థికపరమైన రాయితీలు స్కాలర్ షిప్ లు, ఫీజు మంజూరు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, మంజూరుకు బడ్జెట్ కేటాయించడం లేదు. ప్రత్యేక హాస్టళ్ళు విద్యా సంస్థలు లేకపోతే బి.సి లు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. జనగణన లో కులగణన చేయడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు వచ్చే పార్లమెంటు సమావేశంలో ఐకమత్యంతో ఒక్కటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి. అలాగే ఆర్డినెన్స్ ప్యాక్టరీ రైల్వే, ఎల్.ఐ.సి. బి. హెచ్.ఈ.ఎల్. బి.డి. ఎల్, బ్యాంకింగ్, రక్షణ సంస్థలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పార్లమెంటులో ఏకమై కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలని కోరారు. పై రెండు ప్రధాన డిమాండ్ల సాధనకై పార్లమెంటులో ఉన్న 34 రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి జులై నెలలో జరిగే పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలని, ప్రభుత్వం దిగిరాకపోతే పార్లమెంటు సమావేశాలు బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## అందెశ్రీ పాటకు అందలం

అనుకున్నారు. కానీ అలాంటిది జరగలేదు. పైగా రాష్ట్రానికి ఒక గేయం అంటూ ఏదీ లేదని 2021 సంవత్సరం నిండు అసెంబ్లీలో అప్పటి మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అడిగిన ప్రశ్నకు కేసిఆర్ ఒక సమాధానంగా చెప్పారు.ఎప్పుడైతే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి ఒక గేయం అంటూ లేదని చెప్పారో.. అప్పుడే రేవంత్ రెడ్డి స్పందించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి గేయం అంటూ లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ అమరవీరులకు పూర్తిగా న్యాయం చేయలేదని, తెలంగాణ అమరవీరుల లెక్క ప్రభుత్వం వద్ద లేదని, కనీసం తెలంగాణ రాష్ట్రానికి ఒక అధికారిక గేయమంటూ కూడా లేదని ఆయన అప్పట్లో ప్రశ్నించారు. ఇదే విషయాలను ప్రస్తావిస్తూ పలు సందర్భాలలో వివిధ వేదికల వద్ద ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి నిలదీశారు.. అయితే దీనిపై ప్రభుత్వం నుంచి ఒక స్పష్టమైన సమాధానం రాలేదు. దీంతో అప్పటి అధికార భారత రాష్ట్ర సమితి డిఫెన్స్ లో పడిపోయింది. ఇదే కాకుండా తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీని పలు సందర్భాల్లో పొగిడిన కేసీఆర్.. ముఖ్యమంత్రి అయిన తర్వాత అసలు పట్టించుకోలేదు. ఒకానొక దశలో తెలంగాణ సాహిత్య అకాడమీకి అందెశ్రీని అధ్యక్షుడిని చేస్తారని వ్యాఖ్యలు వినిపించాయి. కానీ అలాంటివి జరగకపోగా.. 10 సంవత్సరాలుగా కెసిఆర్ ఆయనను పట్టించుకోలేదు. పైగా తనకు భజన చేసే వారికి మాత్రమే పదవులు ఇచ్చారనే అపవాదు కూడా కెసిఆర్ మూట కట్టుకున్నారు. ఇలా 10 సంవత్సరాలు గడిచిన తర్వాత ఎన్నికలు రానే వచ్చాయి. ఎన్నికల సమయంలో తెలంగాణకు రాష్ట్ర గేయాన్ని ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి అందెశ్రీతో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అందెశ్రీ తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం ఉద్దేశాన్ని రేవంత్ ముందు ఉంచారు. అంతేకాదు పాలకుడికి ఎటువంటి సోయి ఉండాలి? కళాకారులపై ఎలాంటి గౌరవం ఉండాలి? కళాకారులను గుర్తించకపోతే వచ్చే నష్టమేంటి? వ్యక్తిగత ప్రతిష్టకు పోతే జరిగే పరిణామాలు ఏంటి? ఇలా అన్ని విషయాలపై రేవంత్ రెడ్డితో అందెశ్రీ మాట్లాడారు. అందె శ్రీ మాటలు రేవంత్ రెడ్డిని కదిలించినట్లు ఉన్నాయి. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం విజయం సాధించింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన నిర్ణయాన్ని ఆదివారం రాష్ట్ర క్యాబినెట్లో చర్చించి అమల్లో పెట్టారు. మొత్తానికి తెలంగాణ రాష్ట్రానికి అధికారిక గేయాన్ని అమల్లోకి తెచ్చారు. అందెశ్రీకి ఇచ్చిన మాట నిలుపుకున్నారు. కెసిఆర్ చేసిన తప్పును రేవంత్ గుర్తుచేసి మరీ సరిదిద్దారు.. ఒక రకంగా కేసీఆర్ ను రేవంత్ తెలంగాణ సెంటిమెంటుతో కొట్టారు. సెంటిమెంట్ కాపీరైట్ భారత రాష్ట్ర సమితికి మాత్రమే సొంతం కాదని నిరూపించారు. మరి ఈ పరిణామాలతో భారత రాష్ట్ర సమితి ఎలాంటి కౌంటర్ ఇస్తుందో వేచి చూడాలి.

## మైనంపల్లి కన్ను

సత్తా హనుమంత రావు కు మాత్రమే ఉన్నది అని కాంగ్రెస్ నాయకులూ నమ్ముతున్నారు.మెదక్ లోక్సభ పరిధిలోని సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీచేసి ఓడిపోయిన జగ్గారెడ్డితో పాటు మైనంపల్లి హనుమంత రావు లాంటి బలమైన అభ్యర్థి కనపడటంలేదు కాంగ్రెస్ పార్టీ కి.ఈ నేపథ్యంలో మైనంపల్లి సిద్దిపేట పర్యటనకు వెళ్లాలని నిర్ణయించుకోవడం ప్రాధ్యాన్యం సంతరించుకున్నది. హరీష్ రావు ను లక్షంగా చేసుకునే తన సిద్దిపేట పర్యటన ఉండబోతున్నదని రాజకీయ వర్గాల్లో అందరికి తెలిసిన విషయమే.ఆ మధ్య మెదక్ పట్టణంలో జరిగిన పార్టీ కార్యకర్తల సభలో, కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ వైఫల్యాలను హరీష్ రావు ఎండగట్టడంతో, మైనంపల్లి కూడా తాను సిద్దిపేట కి వచ్చి మరీ హరీష్ రావు వైఫల్యాలను గురుంచి మాట్లాడుతానని ఛాలెంజ్ చేసాడు.హరీష్ రావు ను తనకు మాత్రమే ఎదుర్కోగలననే విషయం నిరూపించుకొని, మెదక్ లోక్ సభ నియోజకవర్గం నుండి తానే బలమైన అభ్యర్థినని చెప్పాలని అనుకుంటున్నాడని కాంగ్రెస్ కార్యకర్తలు భావిస్తున్నారు. మెదక్, రామాయంపేట అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పోటీ చేసిన అనుభవం ఉండటం, తన కుమారుడు మైనంపల్లి రోహిత్ కూడా మెదక్ ఎమ్మెల్యే గ ఉండటం మైనంపల్లి కి కలిసొస్తుందని కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అంటున్నారు.ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరిని ఎంపీ అభ్యర్థిగా నిలపాలనే విషయంపై, పార్టీ నాయకత్వం ఒక నిర్ణయం తీసుకోలేదని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. జగ్గా రెడ్డి కానీ, మైనంపల్లి కానీ తాము పోటీచేస్తామని ఇంతవరకు బాహాటంగా ప్రకటించకపోయినా వారి ప్రకటనలు చుస్తే ఆ ఇద్దరు నాయకులు మెదక్ లోక్ సభ నియోజకవర్గముని దృష్టిలో పెట్టుకొనే ఈ ప్రకటనలు చేస్తున్నట్లు అర్థమవుతోంది.

### కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

### కారు కూతలు కూసే నేతలు...

# రాజకీయానికి దూరం అసభ్య పదజాలం

**తెలంగాణ రాష్ట్రంలో తాజాగా అసభ్య పదజాలం వికృత రూపాలకు దారితీస్తుంది. గడచిన పది సంవత్సరాల్లో ఈ విష సంస్కృతి మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఏ పరిచయం చేశాడు అని అధికార పార్టీ కాంగ్రెస్ అంటుంటే లేదు మీరే మొదలుపెట్టారు అన్న వాదోప వాదాలు జరుగుతున్నాయి.. ఇంతకీ రాజకీయాల్లో అసభ్య పదజాలం దూరంగా ఉండాల్సింది పోయి అసభ్యంగా మాట్లాడడమే ప్రామాణికంగా మారుతున్న రాజకీయంలో బలి పశువులు ఎవరు? రాజకీయంలో అసభ్య పదజాలాన్ని వాడొచ్చా? ఇదెక్కడి విష సంస్కృతి? తెలంగాణ సంస్కృతి అంటే ఇదేనా? ఇలాంటి ఎన్నో విషయాలపై 'జయభేరి' రాజకీయ సమగ్ర విశ్లేషణే కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ విశ్లేషణ....**




జయభేరి, హైదరాబాద్ :

తాజాగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పట్టరాని కోపంతో సీఎం రేవంత్ రెడ్డి పై చెప్పు చూపించడం మీడియాకు మంచి పండుగ వాతావరణంగా మారిపోయింది. పదేపదే బాల్క సుమన్ చెప్పు చూపించడానికి చూపిస్తూ దానిపై డిబేట్లు పెడుతూ నానా రాద్ధాంతం చేస్తుంది. నిజానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిపై చెప్పు చూపించడం నేరం ఇలాంటి వారిని విడిచి పెట్టొద్దు. ఎందుకంటే గతంలో ఎమ్మెల్యేగా ఎంపీగా పనిచేసిన రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా ప్రజా ప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఉన్న నాయకుడిగా తాను ప్రజలకు మార్గదర్శక ఉండాలి కానీ ఇలా రౌడీయిజాన్ని చూపిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడం తాజా ముఖ్యమంత్రిని చెప్పు తీసుకొని కొడతా అన్నట్టు చూయించడం ఇది క్షమించరని నేరం రాజ్యాంగ విరుద్ధం. నిజానికి దళిత జాతిలో పుట్టి ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థి నాయకుడిగా ఎదిగిన బాల్క సుమన్ తన ఉద్యమ కాలం నుంచి గుండాయిజాన్ని రౌడీయిజాన్ని నమ్ముకోవడం అది ఇప్పటికీ ఆ దాఖలాలు కనిపిస్తుండడం తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టుగా కనిపిస్తోంది. ఇలాంటి నాయకులను పెంచి పోషించింది సాక్షాత్ మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్... రాష్ట్రం సాధించుకున్న తర్వాత మొట్టమొదటిగా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కేసిఆర్ 10 సంవత్సరాల్లో పూర్తిగా సంస్కృతి సాంప్రదాయాలను పూర్తిగా మార్చేసి ఇలాంటి నాయకులకు ఆశ్రయం కల్పించి ప్రజాక్షేత్రంలో వారిని ఎమ్మెల్యేగా ఎంపీగా నిలబెట్టి ఇవ్వాలా వారిని మరొక్కసారి ప్రజాక్షేత్రంలోకి వదిలాడు. ఇది బాల్క సుమన్ వ్యక్తిగతంగా చేసింది కాదు అనేది స్పష్టంగా తెలుస్తోంది. నేటి యువత రాజకీయ ఊబిలో పడిపోయి తమ జీవితాల్ని బలి పశువులుగా మార్చుకోవడం అంటే బాల్క సుమన్ ని చూసి నేర్చుకోవచ్చని నేటి యువత అర్థం చేసుకోవాలి. విద్యార్థి నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న బాల్క సుమన్ కెసిఆర్ పాదాలకు మడుగులు కాళ్లకు చెప్పులు ఇస్తూ దొర బానిస లాగా బ్రతికి ఎమ్మెల్యే సీటు ఎంపీ సీటును దక్కించుకొని ప్రజా నాయకుడిగా కొనసాగిన ప్రజల మనిషిగా పేరు తెచ్చుకోకపోవడం ఇందుకు నిదర్శనం. నిజానికి తెలంగాణ ఉద్యమం ఎందరినో రాజకీయ నాయకులుగా కళాకారులుగా తయారు చేసింది. తెలంగాణ అంటేనే ఉద్యమాలకు ఊపిరి పూసింది పోరాటాల పురిటి గడ్డ అంటూ పెద్ద పెద్ద పదాలు వల్లించిన ఇలాంటి రాజకీయ నాయకులు ఈ నేలతల్లి కన్నది అని మనకి మనమే సిగ్గుపడాలి. పదేళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్ర ప్రగతి కొంత మేరకు సాధించిన అవినీతి అక్రమాలు భూకబ్జా ప్రతి విషయంలో తమ స్వార్థ బుద్ధిని ప్రదర్శించిన గత పార్టీ మిగిల్చిన విష సర్పాలే ఇలాంటి విద్యార్థి నాయకులుగా మారి ఒక ముఖ్యమంత్రి అని చూడకుండా తనపై చెప్పు తీసి మరి కెమెరా ముందు చూపించడం అతని దుర్మార్గానికి ప్రతీకగా నిలుస్తోంది. ఇక ఇదే విషయాన్ని చూపించిన మీడియా కచ్చితంగా ఆ బాధ్యత తీసుకొని అతనికి శిక్ష పడేలా చేయాలి. ఎందుకంటే రాజ్యాంగ పరిరక్షణలో మీడియా నాలుగో సింహం గా ఉంటుంది కనుక కచ్చితంగా ఆ బాధ్యతని మీడియా ప్రభుత్వ పెద్దలకు చేరవేసేలా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పని చేసినందుకు గర్వకారణంగా ఉంది. ఇప్పటికే బాల్క సుమన్ పై క్రిమినల్ కేసులు పెట్టాలని పోలీసు విభాగం ఆలోచిస్తున్నప్పటికీ ఆ దిశగా అడుగులు పడతాయా అనేది చూడాల్సిందే. ఒక మాజీ ఎమ్మెల్యే సీఎం అని చూడకుండా ఇంత నీచంగా మాట్లాడడం ఇది అంతా ఆషామాషీ విషయం కాదు. కేవలం కేసీఆర్ ఎత్తుగడకు ఇదొక ఉదాహరణ...

రాష్ట్రంలో త్వరలో ఎంపీ ఎలక్షన్లో వస్తున్న నేపథ్యంలో ఆ విషయంలో పూర్తిగా ట్రాక్ను పక్కకు తప్పించడానికి ఇదొక నాటకానికి తెర లేపారు కేసీఆర్.. తన పెంపుడు మేలు జాతి కుక్కలకు పని కల్పించాడు అనేది అధికార పక్షం కాంగ్రెస్ నేతల వాదన... ఇప్పటికే బాల్క సుమన్ చేసిన కామెంట్ పై ఆయా ప్రజా సంఘాలు కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహ ఆవేశాలకు లోనవుతున్న సమయంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు కూడా తప్పే ప్రమాదం లేకపోలేదు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలను చకచగా అమలుపరచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ మీటింగ్ ఏర్పాటు చేసి ఇప్పటికే రెండు పథకాలకు శ్రీకారం చుట్టి మొత్తం నాలుగు పథకాలను అమలు పరచడానికి రంగం సిద్ధమైపోతున్న తరుణంలో ఇలాంటి కామెంట్స్ ని ప్రజలకు చేరవేసే క్రమంలో విద్యార్థి నాయకులను వాడుకోవడం కెసిఆర్ కు ఇదేమి కొత్తేమీ కాదు... కెసిఆర్ తను అనుకున్న పని సాధించుకోవడానికి ప్రస్తుతం ఉన్న టాపిక్ ని పక్కదారి మళ్లిస్తూ ఇలాంటి కిందిస్థాయి నాయకులతో పరుష పదజాలంతో కామెంట్ చేపిస్తాడు.. ఆ తర్వాత సమాజం మొత్తం కామెంట్స్ వైపు తిరుగుతుంటే తన పని మాత్రం ఢిల్లీలో చక చక ముగించుకొని మళ్ళీ అధికారంలోకి రావడానికి ప్రభుత్వాన్ని ఇరగటం లో పెట్టడానికి పథక రచనలు చేస్తాడు.. ఎందుకంటే కెసిఆర్ కాంగ్రెస్ తెలుగుదేశం ఆయా పార్టీలో పనిచేసి పూర్తిగా దొంగ నాటక రాజకీయాలకు అలవాటు పడ్డాడు. రాజకీయ ప్రత్యర్థులను ఎలా మట్టి కరిపించాలో ఆయనకు తెలిసినంతగా మరే నాయకుడికి తెలియదు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర గురించి నానా విధాలుగా వినపడుతున్న ఓటమి తరువాత కెసిఆర్ ఆ ఓటమిని జీర్ణించుకోవడం లేదు. ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన తర్వాత కెసిఆర్ ఏ క్షణాన రేవంత్ రెడ్డిని సీఎంగా చూడలేదు. కనీసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని సంభాషించలేదు. ఇదే ఇప్పుడు తెలంగాణ ప్రజల్లో బాగా నానుతున్న విషయం. అంటే కెసిఆర్ రేవంత్ రెడ్డిని సీఎంగా చూడడానికి ఇష్టపడడం లేదు. ఎందుకంటే దొర అని పిలిపించుకున్న కేసీఆర్ ఇంకా తాను అధికారంలో ఉన్న నాయకుడినే అనుకుంటూ పగటి కలలు కంటున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి అదిలాబాద్ పర్యటనలో భాగంగా కెసిఆర్ చేసిన కామెంట్లపై బదులుగా రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలే చేశాడు. ఇలా ఒకరికొకరు పరుష పదజాలం మాట్లాడడం రాజకీయాన్ని అడ్డుపెట్టుకోవడం సమంజసం కాదు.

**రాజకీయంలో పరుష పదజాలన్ని వాడొచ్చా!?**

రాజకీయం అంటేనే పవిత్రమైన యజ్ఞం. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ ప్రజలకు ఉపయోగపడుతూ ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని కోరుకునే ఒక నిరంతర ప్రక్రియ రాజకీయం.. భారత రాజ్యాంగంలో రాజకీయ నాయకుడికి చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రజా నేతగా ప్రజా నాయకుడిగా ప్రజల కోసం స్వచ్ఛందంగా పనిచేసే వ్యక్తిని మహోన్నతమైన వ్యక్తిగా రాజ్యాంగం అభివర్ణించింది. అలాంటి పవిత్రమైన రాజకీయం రాను రాను వ్యభిచారంగా మారిపోయింది. మారుతున్న కాలానికి మనుషులు మారారు కాబట్టి రాజకీయాన్ని కూడా మలినం చేసిన ఘనత ఈనాటి రాజకీయ పార్టీలది. దీనికి అన్ని పార్టీలు బాధ్యత వహించాల్సిందే... రాజకీయంలో తెల్లని బట్టలు వేస్తారు అంటే శాంతికి నిదర్శనంగా ప్రజల నేతగా ప్రజల వంతు బాధ్యతను నిర్వహిస్తూ ప్రజాపక్షానికి పునాదులు వేయాలి... కానీ దాదాగిరికి రౌడీయిజానికి భూకబ్జాలకు సెటిల్మెంట్లకు గుండా యుజానికి అడ్డంగా మారిపోతున్న రాజకీయాలను విశ్లేషణ చేయాలంటే ప్రాణాల మీద ఆశలు వదులుకోవాల్సిందే....

ఏది ఏమైనా రాజకీయాల్లో ఇలాంటి పరుష పదజాలాన్ని వాడడం సమంజసం కాదు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత పది సంవత్సరాలు గడిచి మూడవ సారి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన దగ్గర నుంచి అభివృద్ధి సంక్షేమ ఫలాల కోసం ప్రభుత్వం తాపత్రయ పడుతున్న శుభసందర్భంలో ఇలాంటి పిచ్చి కామెంట్లను చేయడం ఆ పార్టీ సభ్యతకు సంస్కారానికి నిదర్శనం... ఇలా మాట్లాడినందుకు బాల్క సుమన్ చట్టపరంగా చర్యలు తీసుకొని అతనికి తెలంగాణ ఉద్యమానికి ముందు 10 సంవత్సరాల రాజకీయ జీవితం తర్వాత వచ్చిన ఆస్తి విలువలను లెక్కకట్టి పూర్తిగా అతని ఆస్తిని తెలంగాణ ప్రజలకు అందించేలాగా అవినీతి నిరోధక శాఖ కూడా పని చేయాలి.. ఇలా అన్ని మాజీ ఎమ్మెల్యేల మంత్రుల ఇళ్లలో సోదాలు నిర్వహించాలి కచ్చితంగా.. అలా చేస్తే తెలంగాణ సంపద ఎక్కడికి పోకుండా తిరిగి ప్రజలకే తెలంగాణ సంపద అందుతుంది... మాట్లాడిన మాటలను చేస్తున్న చేతులను పరిశీలిస్తే కేవలం అధినేత కేసిఆర్ మెప్పు కోసం ఇలాంటి పిచ్చి కారు కూతలను మాట్లాడే నేతలను చూస్తే అయ్యో పాపం అందుకోవాల్సిందే....



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, కవి, సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

## భవన్ కు కేసీఆర్

కార్యచరణ పై చర్చిస్తారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత కేసీఆర్ తన నివాసంలో కిందపడటంతో ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు కేసీఆర్ కు పరీక్షలు నిర్వహించి తుంటి సర్జరీ చేశారు. తుంటి సర్జరీ అనంతరం కేసీఆర్ ఇటీవల కోలుకున్నారు. దీంతో ఈనెల 2న అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తరువాత పార్లమెంటరీ సమీక్షా సమావేశాల్లో కేసీఆర్ తరచూ పాల్గొంటున్నారు. తాజాగా, అసెంబ్లీ ఎన్నికల తరువాత తొలిసారి తెలంగాణ భవన్ కు చేరుకున్నారు. కేసీఆర్ తెలంగాణ భవన్ కు వస్తున్నారని తెలుసుకున్న పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తెలంగాణ భవన్ వద్దకు చేరుకున్నారు. కేసీఆర్ సీఎం.. కేసీఆర్ సీఎం అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరవుతారని, ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ పార్టీని నిలదీస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. కేసీఆర్ సెకండ్ ఇన్నింగ్స్ మీరే చూస్తారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడు, ప్రజానాయకుడు, రానేరాదన్న తెలంగాణను 14ఏళ్లు పోరాడి సాధించిన నేత కేసీఆర్ అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ సంక్షేమంకోసం, ప్రజల అభివృద్ధికోసం అలుపెరగని పోరాటం చేస్తారు, రాబోయే రోజుల్లో మీరే చూస్తారు అంటూ హరీష్ రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు ప్రజల కష్టాలు పట్టడం లేదు.. ప్రజలకు కష్టాలు పెరగడమే కాంగ్రెస్ ప్రభుత్వంతో వచ్చిన మార్పు అంటూ హరీష్ రావు ఎద్దేవా చేశారుఅసెంబ్లీ ఎన్నికల తర్వాత నల్లగొండలో భారీ బహిరంగసభ నిర్వహించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ప్రాజెక్టుల అప్పగింత వల్ల.. తెలంగాణ రైతాంగం భారీగా నష్టపోతుందని బీఆర్ఎస్ వాదిస్తోంది

## హాల్ టిక్కెట్లు విడుదల

డౌన్లోడ్ చేసుకోవాలి. విద్యార్థులు తమ అడ్మిట్ కార్డులను సంబంధిత పాఠశాలల నుంచి పొందవచ్చు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు, ప్రైవేటు విద్యార్థుల అడ్మిట్ కార్డులను కూడా సీబీఎస్ఈ విడుదల చేసింది.

**హాల్టికెట్లు ఇలా డౌన్లోడ్ చేసుకోండి..**

హాల్టికెట్ల కోసం విద్యార్థులు మొదట అధికారిక వెబ్సైట్లోకి వెళ్లాలి. cbse.gov.in. అక్కడ హోంపేజీలో కనిపించే 'Main website' టాబ్ మీద క్లిక్ చేయాలి. క్లిక్ చేయగానే వచ్చే పేజీలో సీబీఎస్ఈ క్లాస్10, 12 పరీక్షల హాల్టికెట్లకు సంబంధించిన లింక్ మీద క్లిక్ చేయాలి. విద్యార్థులు తమ వివరాలు నమోదుచేయగానే పరీక్ష హాల్టికెట్లు కంప్యూటర్ స్క్రీన్ మీద కనిపిస్తాయి. హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలి. ప్రింట్ తీసుకుని పరీక్షల సమయంలో వెంటతీసుకెళ్లాలి. సీబీఎస్సీ బోర్డ్ పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఫిబ్రవరి 15 మార్చి 13 వరకు పదోతరగతి పరీక్షలు, ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2 వరకు 12వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ప్రైవేటుగా పరీక్ష రాస్తున్న వారి అడ్మిట్ కార్డులను విడుదల చేశారు. కాగా, పరీక్షకు పరీక్షకు మధ్య గ్యాప్ ఇవ్వడంతోపాటు జేఈఈ మెయిన్ వంటి పోటీ పరీక్షల తేదీలను దృష్టిలో ఉంచుకుని షెడ్యూల్ను రూపొందించారు. సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షలకు సంబంధించి, ఫిబ్రవరి 16న జరగాల్సిన రిటైల్ పేపర్ను ఫిబ్రవరి 28కి మార్చారు. మార్చి 4, 5 తేదీల్లో జరగాల్సిన టిబెటన్, ఫ్రెంచ్ పరీక్షలను ముందుకు తీసుకొచ్చారు. ఫిబ్రవరి 20న ఫ్రెంచ్, ఫిబ్రవరి 23న టిబెటన్ పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారు. సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షలకు సంబంధించి కేవలం ఫ్యాషన్ స్టడీస్ సబ్జెక్టు పరీక్ష తేదీ మాత్రమే మారింది. మార్చి 11న జరగాల్సిన ఈ పరీక్షను మార్చి 21కి మార్చారు. పదోతరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13 వరకు; 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయి.

ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 10.30గంటలకు మొదలవుతాయని సీబీఎస్ఈ బోర్డు తెలిపింది.జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో, అంతర్జాతీయ ఒలింపియాడ్లలో పాల్గొంటూ సీబీఎస్ఈ10, 12 తరగతుల పరీక్షలు రాయలేని విద్యార్థుల కోసం సీబీఎస్ఈ బోర్డు ప్రత్యేక పరీక్షలను నిర్వహించాలని కూడా కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. అయితే ఇది కేవలం రాతపరీక్షలకు మాత్రమే వర్తిస్తుంది. కంపార్ట్మెంట్, ప్రాక్టికల్స్కు ప్రత్యేకంగా పరీక్షలను మాత్రం అందరితో కలిపే రాయాల్సి ఉంటుంది. క్రీడలు, ఎడ్యుకేషన్ పోటీల్లో పాల్గొనేలా యువతను ప్రోత్సహించేందుకే విద్యాశాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్షల విధానంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(Central Board Of Secondary Education) కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం (202425) నుంచి ఏడాదిలో రెండుసార్లు బోర్డు పరీక్షలను నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే పరీక్షలను రెండుసార్లు రాయాలా లేదా ఎప్పటిలా ఒకేసారి రాయాలా అనేది విద్యార్థుల ఇష్టమని స్పష్టం చేసింది. ఇది పూర్తిగా ఐచ్ఛికం. విద్యార్థులు రెండు సార్లు తప్పనిసరిగా రాయాలన్న నిర్బంధమేమీ లేదని తెలిపింది. ఒకవేళ రెండు సార్లు పరీక్షలు రాస్తే.. ఎందులో ఎక్కువ మార్కులు వస్తే.. ఆ మార్కులనే పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించింది.

# బోడుప్పల్లో డబుల్ లబ్ధిదారులకు పట్టాలిచ్చారు.. అభివృద్ధి మరిచారు..?

- త్రాగునీరు, కరెంట్, డ్రైనేజీ మౌలిక సదుపాయాల కోసం అర్జీ
- మౌలిక సదుపాయాల కోసం అధికారుల చుట్టూ అర్జీలు
- 74 కుటుంబాలను ఆదుకోవాలని ప్రజావాణి కలెక్టర్ కు వేడుకలు
- "డబుల్" లో స్లాపులు, గోడలు తప్ప మరేమీ లేని పరిస్థితి నెలకొంది..?
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సర్ మమ్మల్ని ఆదుకోవాలని అర్జీ


**జయభేరి, మేడ్చల్/మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ స్కీమ్ లబ్ధిదారులకు మేడిపల్లి మండల కార్యాలయం నుండి 74 కుటుంబాలకు పట్టాలు (అలాట్మెంట్ లెటర్స్) ఇచ్చి 8 నెలలు గడిచింది. అయినా ఇప్పటివరకు ప్రభుత్వం గానీ పాలకవర్గం గానీ అధికారులు గానీ డబుల్ బెడ్ రూమ్స్ లలో ఎలాంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. ఈ సందర్భంగా సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు.

ఈ మేరకు వారు మాట్లాడుతూ.. మాకు అప్పటి ప్రభుత్వం, మాజీ మంత్రి, ఇప్పటి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్, ఆర్ డిఓ, మేడిపల్లి మండల ఎమ్మార్వోల ఆధ్వర్యంలో పట్టాలిచ్చారు గాని అభివృద్ధి మాత్రం మరిచారని, పట్టాలు తీసుకొని వెళ్లి బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్స్ చూడగా అక్కడ కేవలం స్లాపులు, గోడలు తప్ప మరేం







లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గత నెల రోజుల నుంచి ఫ్లాట్స్ లోకి వెళ్లి అందులో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతూ అర్జీలు పెట్టుకోవడం జరుగుతుందని, ఎక్కడ వెళ్లిన మాకు ఎలాంటి దరి దొరకలేదని, చివరికి జిల్లా కలెక్టర్ గౌతమ్ సార్.. మాకు న్యాయం చేయాలని మౌలిక సదుపాయాలు అంటే కనీస వసతులు త్రాగు నీరు, కరెంటు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.



## నిజాయితీ చాటుకున్న ఆరిఫ్ ఖాన్

- పోగొట్టుకున్న 30 వేల రూపాయల విలువ గల చరవాణి అందజేత

**జయభేరి, ఇల్లందు :**

పట్టణంలోని 24 ఏరియా కు చెందిన మహేష్ పని నిమిత్తం బజారుకు వెళ్లిన సందర్భంలో తన యొక్క చరవాణి జేబులో నుంచి కింద పడిపోయింది. అదే సమయంలో దొ నంబర్ బస్తీకి చెందిన ఆరిఫ్ ఖాన్ అనే విద్యార్థి కి చరవాణి దొరికింది. వెంటనే స్పందించి ఆరిఫ్ ఖాన్ చరవాణి పోగొట్టుకున్న యాజమానికి సమాచారం అందించి చరవాణిని అందించడం జరిగింది. ఆరిఫ్ ఖాన్ కు ఫోన్ యాజమాని మహేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆరిఫ్ ను పలువురు అభినందించారు.

## పిఅర్ టియు క్యాలెండర్, డైరీ పంపిణీ




**జయభేరి, ఇల్లందు :**

పిఅర్ టియు ఇల్లందు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇల్లందు డిఎస్ పి రమణ మూర్తి, పట్టణ సీఐ కరుణాకర్, ఎస్ టిఓ కృష్ణయాదవ్, శ్రీనివాస్ రెడ్డి లకు క్యాలెండర్, డైరీ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ఐటి డిఎ విభాగం ప్రతినిధులు మోతిలాల్, సీనియర్ పిఅర్ టియు నాయకులు విజయ్ కుమార్, పిఅర్ టియు జిల్లా, మండల విభాగ నాయకులైన సుధాకర్, మేరీ, అనిఏమేల్యా, సాగర్, బన్సిలాల్, లింగ్యా, సాగర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

**జయభేరి, హైదరాబాద్:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రహమత్ నగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బాల్కసుమన్ దిష్టిబొమ్మ, శవయాత్ర కార్యక్రమం రహమత్ నగర్ లోని దళిత నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రహ్మత్ నగర్ డివిజన్లో పెద్ద ఎత్తున శవయాత్ర మరియు దిష్టిబొమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమాన్ని తీవ్రంగా ఖండించారు.. ఏ రోజు దళిత గురించి మాట్లాడని వాడు సిఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే హక్కు నీకు లేదని ఇంకోసారి ఏ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మాట్లాడితే ఇంటిని ముప్పడిస్తామని .. హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రేమనగర్ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ సిఎన్కరెడ్డి. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సాంకేతికతతో భోధన చేయాలి

- మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎఫ్డీపీ ప్రారంభం

**జయభేరి, మేడ్చల్ :**

మనం జీవిస్తున్న వేగవంతమైన సాంకేతిక ప్రపంచంలో అధ్యాపకులు బోధన పద్ధతులను మెరుగుపరుచుకోవడమే కాకుండా సాంకేతికతతో విద్యార్థులకు బోధన అందించాలని బీహెచ్ఈఎల్ ఆర్అండ్ డీ డైరెక్టర్ మోహన్ రావు తెలిపారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 5 రోజుల పాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎస్ఓపీ) కార్యక్రమాన్ని సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్



ప్రొఫెసర్ చక్రవర్తి భగవతి, హెచ్సీయూ ప్రొఫెసర్ రుక్మ రేఖ, కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత తో కలిసి సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో అభివృద్ధి చెందడానికి విద్యార్థులను శక్తివంతం చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. సాంకేతికతను అప్గ్రేడ్ చేయడానికి, బోధనకు సహాయపడే కొత్త విషయాలు తెలుసుకునేందుకు ఎఫ్పీపీ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. నైపుణ్యాలను పెంచుకోవడం, విద్యార్థులకు కొత్తదనంతో పాఠాలు చెప్పడం అధ్యాపకులు అలవర్చుకోవాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మాధవిలత మాట్లాడుతూ ఐదు రోజుల కార్యక్రమంలో డాటా అనాలసిస్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ డిసైన్ అండ్ ఆటోమేషన్, స్టాక్ మార్కెట్, ట్రేడింగ్ అనాలసిస్ అంశాలపై అధ్యాపకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డీన్లలు, టీపీఓ, వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.



## భూగర్భ డ్రైనేజీ.. సిసి రోడ్డు పనులు ప్రారంభం

- కార్పోరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ అంబేద్కర్ నగర్ పేజ్ 3 కాలనీలో రూ. 8 లక్షల అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పోరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్లోని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నాదృష్టికి తీసుకు వస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో



మరిన్ని నిధులను తీసుకువచ్చి డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి నవీన్, సుదర్శన్, సత్యం చారీ, అరవింద్ గౌడ్, వార్డు ఆఫీసర్ శంకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**జయభేరి, మందమర్రి :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డిని ఉద్దేశించి టిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఉస్మానియా విద్యార్థి నాయకునిగా, తెలంగాణ ఉద్యమ నాయకుడు అని చెప్పుకునే బాల్క సుమన్ ఎన్నికల్లో ఓటమికి గుర్రై విచక్షణ కోల్పోయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి చేస్తున్న వ్యాఖ్యలు సిగ్గుచేటు జిల్లాలో మూడు స్థానాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బలంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధించిన గెలుపును టిఆర్ఎస్ పార్టీ నాయకత్వం జీర్ణించుకోవడంలేదు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ ధ్యేయంగా, ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలను అమలు చేసే దిశగా ప్రజా



దీవెనలతో ముందు సాగుతున్న ప్రభుత్వ పాలనను టిఆర్ఎస్ నాయకత్వంతో పాటు జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలు జీర్ణించుకోవడం లేదు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తక్షణమే భేషరతుగా వెనక్కి తీసుకోవాలి లేనిచో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాలతో తీసుకునే నిర్ణయాలతో బాల్క సుమన్ కు గుణపాఠం తప్పదు.




## జూట్ బ్యాగుల కంప్యూటర్ శిక్షణ

**జయభేరి, దేవరకొండ :**

బైట్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన జూట్ బ్యాగులు కంప్యూటర్ శిక్షణ, కుట్టు మిషన్ కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్. దేవరకొండలో బైట్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన జూట్ బ్యాగులు కంప్యూటర్ శిక్షణ కుట్టు మిషన్ కేంద్రంను ప్రారంభించి శిక్షణ పొందిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దేవకొండ నియోజకవర్గంలోని మహిళలు అన్ని రకాలుగా విద్యా సాంకేతిక రంగాలలో ముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధారికతకు నిరుపేద మహిళలు విద్యార్థులకు పెద్దపీట వేస్తుందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ (ARDS)చైర్మన్ ఎండి, ఖాజా ఖైరాత్ అలీ, బైట్ కంప్యూటర్ నిర్వాహకుడు ఎండీ మహమూద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి యూనుస్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాన్, చందంపేట పిఏసిఎస్ చైర్మన్ జాలె నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అదనపు గదులు సైన్స్ ప్రయోగశాల ప్రారంభం

- ఎమ్మెల్యే శ్రీ నేనవత్ బాలు నాయక్

**జయభేరి, చందంపేట :**

చందంపేట మండల కేంద్రంలో కస్తూరి బాయ్ పాఠశాలలో అదనపు గదులు సైన్స్ ప్రయోగశాల, మరమ్మత్తుల కోసం 85 లక్షల పీఎం శ్రీ నిధుల నుంచి మంజూరు చేసిన శాసనసభ్యులు నేనవత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వ పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. విద్యార్థులు ఇష్ట పడి చదివి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, చందంపేట ఎంపీపీ పార్వతిచందు నాయక్, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ దేవరకొండ సర్పంచ్ పున్న వెంకటేష్, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ నాయక్, మండల ఎంపిటిసి మల్లయ్య, ఆప్షన్ నెంబర్ సాదిక్, డిఈఓ శైలజ, ఎంఈఓ సామ్యా నాయక్, కస్తూరిబాయ్ పాఠశాల హెచ్ ఓ కుక్కల కవిత, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేతావత్ రమేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ, బాబురాం నాయక్, వెంకటయ్య, శ్రీధర్, మాజీ ఎంపిటిసి మహా లక్ష్మయ్య, భరత్ నాయక్, విజయ్, రేకులగడ్డ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, కాప్రా :**

అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ 1 నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కాప్రా మున్సిపల్ కార్యాలయం లో కాప్రా డివిజన్ DC ముకుంద్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయి జెన్ శేకర్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ చిలక నగర్ డివిజన్ కి చెందిన రిటైర్డ్ సీఐ లక్ష్మి నారాయణ ఇంటికి వెళ్ళి పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్, మాస శేకర్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, ఉప్పల్**

ప్రభాత జయభేరి
jayabheridaily.com



## మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ చేసిన సేవలు మరువలేనివి

- ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి
- పదవి లేకున్నా ప్రజలకు సేవ చేస్తా
- తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్
- సర్పంచ్ ను, పాలకవర్గాన్ని, ఎంపీపీని పూల వర్షంతో స్వాగతం పలికి సన్మానించిన గ్రామస్తులు

**జయభేరి, కొత్తూరు, ఫిబ్రవరి 06 :**

ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి కొనియాడారు. ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న కొత్తూరు మండలం ఎస్ బీ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ ను, పాలకవర్గ సభ్యులను, పంచాయతీ సిబ్బంది కి అభినందన సభ ఏర్పాటు చేసి వారికి గ్రామస్తులు పులమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. గ్రామ పాలక వర్గం ఈ ఐదేళ్లలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచిందని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన దగ్గర నుండి ఈ ఐదేండ్ల కాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేసిన వారికీ కృతజ్ఞతలు తెలిపారు. పదవి కాలం పూర్తయిన ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి తనవంతు సహాయ సహాకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, కో అప్షన్ మెంబర్లు గ్రామస్థులు, యువకులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి

- కేంద్ర కార్మిక సంఘాల, రైతు సంఘాల డిమాండ్

**జయభేరి, అదిలాబాద్:**

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండల కేంద్రంలో సమ్మె పోస్టర్ను విడుదల చేశారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న మాట్లాడుతూ, . కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల అవుతుంది కార్మికులకు రైతులకు అన్నయ్య ఏం చేసిందని అన్నారు ,ఈరోజు కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు,ఉద్య 2024 ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ప్రతి ఇంటింటికి కరపత్రాన్ని పంచి ప్రజలందరికీ బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అన్యాయాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని డిమాండ్ చేశారు. 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లను మారుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కార్మిక వర్గం రైతులు బుద్ధి చెప్పాలని కోరారు నాలుగు లేబర్ కోడ్లు అమలు అయితే సంఘం పెట్టుకునే హక్కుని కోల్పోతారు. వ్యవసాయ చట్టాలను తీసుకొస్తే రైతులందరికీ అన్యాయం జరుగుతుందని తెలియజేశారు. అచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కి బుద్ధి చెప్పాలని కార్మికులను రైతులను కోరారు.

## వై నాట్ 17 అంటున్న బీజేపీ

ఎంఐఎం జాగీరని భావించారు. కానీ పాతబస్తీలోనూ హిందువులంతా ఓటుబ్యాంకుగా మారబోతున్నరు. హైదరాబాద్ పై కాషాయ జెండాను ఎగరేయబోతున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ సహా రాష్ట్రంలో లక్షలాది భోగస్ ఓట్లున్నట్లు ఆధారాలు సేకరించాం. అట్లాగే పెద్ద ఎత్తున ఓట్లు కూడా గల్లంతయ్యాయి. ఓటర్లను సుదూర ప్రాంతాల్లోని పోలింగ్ బూత్ లకు కేటాయించడంతో ఓటింగ్ శాతం కూడా తగ్గింది. వీటికి సంబంధించి బీజేపీ నేతలు మర్రి శశిధర్ రెడ్డి, ఆంటోనీరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బృందం అన్ని ఆధారాలతోసహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీనికితోడు కొత్త ఓటర్లను నమోదు చేయిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలంతా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఒక నిర్ణయానికి వచ్చారు. అన్ని సర్వేలు, జాతీయ మీడియా సంస్థలు సైతం బీజేపీ తెలంగాణలో అత్యధిక సీట్లను గెలవబోతోందని నివేదికలు కూడా ఇచ్చాయని బండి సంజయ్ స్పష్టం చేశారు. అయోధ్య దర్శనానికి వెళ్లే భక్తుల కోసం రైల్వే శాఖ ప్రత్యేకంగా రైళ్లను ప్రకటించింది. బీజేపీకి సంబంధం లేదు. భక్తులు అయోధ్య వెళ్లి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే రైలు ప్రయాణంసహా అన్ని రకాల వసతి సౌకర్యాలను కల్పిస్తూ భక్తులను ఒక్కో పార్లమెంట్ సెగ్మెంట్ నుండి రైళ్లను ప్రత్యేకంగా వేసింది. గావ్ ఛలో అభియాన్ లో భాగంగా ప్రతి నాయకుడు ఒక్కో గ్రామానికి వెళ్లి పల్లె నిద్ర చేయాలి. నగరాల్లో బస్తీ నిద్ర చేయాలి. 24 గంటలపాటు ఆ గ్రామంలో, బస్తీలో ఉండి ప్రజలతో, కార్యకర్తలతో మమేకం కావాలి. చారిత్రాక కట్టడాలుంటే సందర్శించాలి. కొత్త ఓటర్లుంటే వారితో మమేమకం కావాలి. అందులో భాగంగా హుజూరాబాద్ లోని రంగాపూర్ గ్రామంలో రాత్రి బస చేయబోతున్నారు. కాంగ్రెస్ లో చేరికలపై,ఏ రాజకీయ పార్టీ అయినా వారి మనుగడ చూసుకుంటుంది. కానీ ప్రజలు మాత్రం బీజేపీనే ఆదరిస్తున్నారు. ఎందుకంటే ఈ దేశానికి దశ దిశ చూపబోయే నాయకుడు నరేంద్రమోదీ మాత్రమేనని విశ్వసిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతల భవిష్యత్తు బాగుండాలంటే వారంతా బీజేపీలో చేరడం ఉత్తమమని సలహా ఇచ్చారు.

## గద్దర్ మా వాడే...

అధికార లాంఛనాలతో జరిపింది. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం గద్దర్ కూతురుకు టీ కాంగ్రెస్ టికెట్ కూడా కేటాయించింది.ప్రగతి భవన్ ముందు ఎండలో కూర్చోబెట్టి ఘటన ఆరోపణలు.. ఆ మచ్చను తొలగించుకునేందుకు తాజాగా బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మాజీ సీఎం కేసీఆర్ గద్దర్ మంచి మిత్రులని కేసీఆర్ మొదటిసారిగా సీఎం అయినప్పటి వీడియోలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోస్ట్ చేశాయి. ఆ వీడియోలో గద్దర్, కేసీఆర్ పక్కనే కూర్చుని మీడియాతో మాట్లాడుతున్న సందర్భం. ఇది వారి స్నేహం అంటూ పార్టీ శ్రేణులు ప్రచారం చేస్తున్నాయి.ఇటీవల బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఓ ప్రముఖ చానల్లో గద్దర్ గురించి మాట్లాడారు. 'గద్దర్ అన్నను ఎవరు మిస్ గైడ్ చేశారో.. గద్దర్ అన్న కేసీఆర్ను కాలవాలనుకుంటే వందకు వంద శాతం ప్రగతి భవన్ ద్వారాలు తెరిచే ఉంటాయి. ప్రగతి భవన్కు ముందు ఆయన కుర్చున్నారనేది కేసీఆర్ను బద్నాం చేయడానికే. దళిత బంధు కార్యక్రమం సమయంలో గద్దర్ చేత ప్రారంభించాలని అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ని కేసీఆర్ పంపితే గద్దర్ రాలేదు. నా దగ్గర ఆ ఫోటోలు ఉన్నాయి' అని రసమయి వ్యాఖ్యలు చేశారు. అయితే గద్దర్ వ్యవహారంలో కాంగ్రెస్కు ఉన్న పాజిటీవ్ను బీఆర్ఎస్ తమవైపు తిప్పుకునే ప్రయత్నాలకు బీఆర్ఎస్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

# కులగణన తర్వాతే ఎన్నికలు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 6**



రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన మేరకు 6 నెలల్లో కులగణన చేపట్టడానికి తక్షణమే ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఆగమాగం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. మంగళవారం (ఫిబ్రవరి 6) వరంగల్ లో బీసీ హక్కుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. బిహార్ లో కులగణన చేసినా కోర్టుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని, కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని, అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినా ముందడుగు వేయలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కొత్తగా దాదాపు 24 వేల మంది బీసీలు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, జడ్పీటీసీలు అవుతాయని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని గుర్తు చేశారు. ఈ రీత్యా పరిపాలనలో బీసీ భాగస్వామ్యం ఉండాలంటే తక్షణమే జనగణన ప్రక్రియను ప్రారంభించాలని పునరుద్ఘాటించారు. అలాగే, బీసీల సంక్షేమ కోసం ప్రతి ఏటా రూ. 20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాబట్టి ఈ 202425 బడ్జెట్ లో ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ కి చట్టబద్ధత కల్పించాలని, ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనగామా జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని అన్నారు. అంతే కాకుండా, అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దీనిపై ఏప్రిల్ 11 లోపు ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చుకునే సౌలభ్యం కల్పించాలని, తద్వారా జనాభా ఆధారంగా రాష్ట్రాల్లో రిజర్వేషన్లు చేసుకోవచ్చని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రతిపాదించారని గుర్తు చేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం రిజర్వేషన్లు చేసుకునే అవకాశాన్ని రాష్ట్రాలకు ఇవ్వడం లేదని తప్పుబట్టారు. నిరంతరం సుప్రీం తీర్పును చూపించి కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించడంలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. 2018 నుంచి ఇప్పటి వరకు 4365 మంది సివిల్స్ కు ఎంపికైతే అందులో కేవలం 1,195 మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉన్నాయని లేవనెత్తారు. ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉన్నా కూడా కేవలం 15.5 శాతం మందిని మాత్రమే ఎంపిక చేశారని చెప్పారు. ఎస్సీలు 5 శాతం, ఎస్టీలు కేవలం 3 శాతం మాత్రమే ఎంపికయ్యారని వివరించారు. కోల్పోతున్న రిజర్వేషన్లపై ఎవరూ మాట్లాడడం లేదని, కాబట్టి బీసీ మేధావులు ఈ అంశంపై గళమెత్తాలని పిలుపునిచ్చారు. హక్కుల కోసం పోరాటం చేయాలంటే... తెలంగాణ ఉద్యమం తరహాలో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉద్యమాలకు పెట్టింది పేరైన వరంగల్ తెలంగాణ ఉద్యమంలో ముందు వరసలో ఉందని గుర్తు చేశారు. భారత జాగృతిగా రూపాంతరం చెందిన తెలంగాణ జాగృతి అనేక సామాజిక అంశాలపై పోరాటాలు చేసిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి బతుకమ్మకు రాష్ట్ర హోదా, నిరాహార దీక్ష చేసి అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం సాధించామని, నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి దాదాపు 20 వేల మంది యువతకు ఉద్యగ కల్పనకు దారిచూపామని, దేశవ్యాప్తంగా మహిళా బిల్లుపై చర్చకు ప్రేరేపించామని వివరించారు.రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, బీఆర్ఎస్ నాయకులు వీ ప్రకాశ్, సుందర్ రాజు యాదవ్, యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు, భారత జాగృతి రాష్ట్ర నాయకుడు దాస్యం విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ వింగ్ కన్వీనర్ గా సామాజిక వేత్త మంచినీళ్ల లక్ష్మణ్ నియామకం

**జయభేరి, జయభేరి, ఫిబ్రవరి 6 :**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బిజెపి మెడికల్ వింగ్ కన్వీనర్ గా ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ మంచినీళ్ల లక్ష్మణ్ ముదిరాజ్ నియమితులయ్యారు. పలు సామాజిక, సంక్షేమ కార్యక్రమాలతో పాటు వైద్య ఆరోగ్య రంగంలో ఆపదలో ఉన్నవారికి విశిష్ట సేవలందించినందుకు గాను ఆయనకు ఈ పదవి అప్పగించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో లక్ష్మణ్ కు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా విక్రం రెడ్డి మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ వైద్యరంగంలో పనిచేసే వారు బిజెపి వైపు నడిచేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం డాక్టర్ మంచినీళ్ల లక్ష్మణ్ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ అధిష్టానం ఈ పదవి అప్పగించినందుకు ఏంతో సంతోషం గా ఉందన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తనకు మెడికల్ కన్వీనర్ గా నియామక పత్రాన్ని అందచేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు వంగరి ఉదయ్ కుమార్, ఓబీసీ జిల్లా మోర్చా కార్యదర్శి పల్లె కుమార్ గౌడ్, మండల బీజేపీ అధ్యక్షుడు కైరా యాదగిరి, ఉపాధ్యక్షుడు సొప్పరి లక్ష్మణ్, మూడు చింతల పల్లి మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, నాయకులు గౌరారం రమేష్, సిహెచ్ వెంకటేష్, నరేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 31 వేల మందికి లేఆఫ్

**జయభేరి, ముంబై, ఫిబ్రవరి 6:**

కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా మొదలైన లేఆఫ్ల పర్వం ఇంకా కొనసాగుతోంది. చిన్నా, పెద్ద కంపెనీలు అన్న తేడా లేకుండా గతేడాది భారీగా ఉద్యోగులను తొలగించాయి. 2023 మొత్తం లేఆఫ్ లతో ఉక్కిరి బిక్కిరి అయిన టెక్కీలకు... ఈ ఏడాది కూడా కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. గతేడాది 2 లక్షల 40 వేల ఉద్యోగాలు ఊడిపోయాయి. ఈ ఏడాది జనవరిలో ఇప్పటికే 30 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఫిబ్రవరి 3 వరకు 122 టెక్ కంపెనీలు 31,751 మంది ఉద్యోగులను ఇళ్లకు సాగనంపాయి .ఈ ఏడాది ఇప్పటి వరకరూ... ప్రముఖ వీడియో కమ్యూనికేషన్ యాప్ జూమ్ 150 మందిని తొలగించింది. క్లౌడ్ సాఫ్ట్వేర్ వెండర్ ఓక్టా 400 మందికి ఉద్వాసన పలికింది. ఆన్లైన్ పేమెంట్ గేట్వే పేపాల్ ఏకంగా 2,500 మందిని తొలగించింది. ఐరోబో 350, సేల్స్ ఫోర్స్ 700, స్విగ్గీ 300400, ఈబే 1000 ఉద్యోగాలను తొలగించాయి. ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీ గూగుల్ సైతం... డిసెంబర్జనవరి మధ్య వెయ్యి మందిని తొలగించింది.ఆర్థిక మాంద్యం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో... గత రెండేళ్లుగా టెక్నాలజీ దిగ్గజ సంస్థలు పొదుపు చర్యలు పాటిస్తున్నాయి. గూగుల్, అమెజాన్ సహా బిగ్ టెక్ కంపెనీలు... పొదుపు చర్యల్లో భాగంగా మరిన్ని ఉద్యోగాలు తొలగించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాయి. మరోవైపు.. ప్రపంచవ్యాప్తంగా పెరిగిన టెక్నాలజీ మానవులకు కొత్త కొత్త ఇబ్బందులను తెస్తోంది. టెక్ రంగంలో ఇటీవల ఏఐ విప్లవాన్ని సృష్టిస్తుంది. ఉద్యోగులు రోజుల తరబడి చేసే పనిని... ఏఐ ద్వారా క్షణాల్లో చేసే అవకాశం లభిస్తుంది. కాబట్టి ఏఐ ఇంకా వృద్ధిలోకి వస్తే ఉద్యోగాల కోత ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

మొత్తానికి.. ఐటీ ఉద్యోగాలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న యువతకు ప్రస్తుత పరిస్థితులు నిరాశ కలిగిస్తున్నాయి. దిగ్గజ కంపెనీలు ఉద్యోగాలపై కోత విధిస్తుండటంతో.. యువత భవిష్యత్తు ఆందోళనకరంగా మారింది.

## రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**జయభేరి, ఫిబ్రవరి 6 :**



మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ లో గల రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయంలోని అమ్మవారికి భక్తులు ఓడిబియ్యం పోసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇక అల్వాల్ కి చెందిన తుమ్మల నరేందర్ రెడ్డి జ్ఞా



పకార్థం ఆయన భార్య తుమ్మల లక్ష్మీ మరియు కుటుంబ సభ్యులు నవ్య, పవన్ రెడ్డి లు 25 కేజీల బియ్యం, మంచినూనె కూరగాయలు అన్నదాన కార్యక్రమానికి అందించగా పశ్చిమగోదావరి జిల్లా పూళ్ల గ్రామానికి చెందిన వర్దినేడి రంగయ్య ధనలక్ష్మి దంపతులు పరమాన్నం అందచేశారు. ఇక శామిర్ పేట్ కు చెందిన దేశం నరేష్ గౌడ్, మేఘన దంపతులు , మరియు కూతురు కలసి వంటచెరుకును అందించారు. కాగా ఈ అన్నదాన కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు విక్రం రెడ్డి, మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు. కోరిన కోర్కెలు తీర్చే రేణుక ఎల్లమ్మ దీవెనలు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా పలువురు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శామిర్ పేట్ కు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్ లో రోడ్డు ప్రమాదం..ఇద్దరు మృతి

**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 6 దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనలో రెండు కార్లు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. సోమవారం అర్ధరాత్రి మేడ్చల్ ఓఆర్ఆర్ లో ఇన్నోవా కార్ వస్తుండగా ఎదురుగా వస్తున్న ఎస్యూవి కార్ ఢీ కొంది. ఒక వ్యక్తి అక్కడి అక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందాడు. ప్రాధమిక దర్యాప్తులో సంఘటన స్థలం మృతి చెందిన మృతుడు వనస్థలిపురం కి చెందిన రెడ్డప్ప రెడ్డి గా గుర్తించారు. ఘటనలో ఇన్నోవా కారు పల్టీలు కొట్టింది. కారు నుజ్జునుజ్జై అందులోని రెడ్డప్ప రెడ్డి అక్కడి అక్కడే మృతి చెందాడు.

## బీఆర్ఎస్ పార్టీకి వరుస షాకులు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 6**

బీఆర్ఎస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ హైకమాండ్ రెడీ అవుతుంటే...నేతలు మాత్రం ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. నిన్న మాజీ డిప్యూటీ సీఎం తాడికొండ రాజయ్య పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా పెద్దపెల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ అనుహ్యంగా గులాబీ పార్టీకి గుడ్ చెప్పారు. పెద్దపల్లి ఎంపీ టికెట్ మరోసారి ఇచ్చేందుకు గులాబీ బాస్ నిరాకరించడంతో వెంకటేష్ నేత పార్టీ వీడినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి... ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఇంటికి వెళ్లారు. కేసీ వేణుగోపాల్ సమక్షంలో నేతకాని వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి ఎంపీ వెంకటేష్ తో పాటు మరో బీఆర్ఎస్ నేత మన్నె జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయాలు మారిపోతున్నాయి. మొన్నటి దాకా అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ నేతలు...పార్టీని వీడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో....నేతలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ... గులాబీ పార్టీని వీడే నేతల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఎంపీ నేతకాని వెంకటేష్...2019 లోక్సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2019లో పెద్దపల్లి స్థానం నుంచి బీఆర్ఎస్ తరఫున ఎంపీగా గెలుపొందారు. పెద్దపల్లి సీటుపై పార్టీ నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతోనే నేతకాని వెంకటేశ్ బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది. పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి హస్తం పార్టీ తరఫున బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ హైకమాండ్...ప్రస్తుతానికి సీటుపై ఎలాంటి హామీ ఇవ్వలేదని తెలుస్తోంది. వారితో పాటు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పలువురు నేతలు హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య... బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. వరంగల్ ఎంపీగా పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు దక్కని నేతలతో పాటు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన సభ్యులు సైతం హస్తం పార్టీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు... సీఎం రేవంత్ రెడ్డిని ఇప్పటికే కలిశారు. వీరంతా తమ నియోజకవర్గాల్లో సమస్యలను, పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లడానికే కలిశామని చెబుతున్నా....సీఎంను కలవడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది.

# జయభేరి సినిమా

## సెప్టెంబర్‌లో వస్తున్న గ్యాంగ్‌స్టర్

పవన్‌కల్యాణ్ తాజా చిత్రం 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రకటించింది. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా నిర్మాణం నుంచే అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నది. కొద్ది మాసాల క్రితం విడుదలైన ఫస్ట్ గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. పవన్‌కల్యాణ్ స్టైలిష్ లుక్స్‌తో కనిపించారు. ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే.. ముంబయి, జపాన్ నేపథ్యంలో నడిచే గ్యాంగ్‌స్టర్ కథాంశమిదని, పవన్‌కల్యాణ్ ఇప్పటివరకు ఈ తరహా రోల్‌లో కనిపించలేదని అంటున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుందని తెలిసింది. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, అర్జున్‌దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్‌రాజ్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు.





## ఆయన అభిమానిగా మారిపోయా

'ఇందులో నా పేరు రచన. యూనిక్ గోల్స్ వున్న అమ్మాయిని. ఈ సినిమాలో అంతర్లీనంగా అద్భుతమైన ప్రేమకథ కూడా ఉంటుంది. దాని గురించి ఇప్పుడు రివీల్ చేయలేను. ఈ సినిమాలో యాక్షన్ ఎంత కొత్తగా ఉంటుందో, రొమాన్స్ కూడా అంత కొత్తగా ఉంటుంది. హీరో హీరోయిన్ల పాత్రల మధ్య కెమిస్ట్రీ యూనిక్‌గా ఉంటుంది' అని కథానాయిక కావ్య థాపర్ అన్నారు. రవితేజ హీరోగా రూపొందిన 'ఈగల్' సినిమాలో ఆమె కథానాయిక. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 9న విడుదల కానుంది. ఈ సందర్భంగా విలేకరులతో ముచ్చటించింది కావ్య థాపర్. 'ఓ బాలీవుడ్ సినిమా షూటింగ్ కోసం ముంబైలో ఉన్న సమయంలో ఈ సినిమా దర్శకుడు కార్తీక్ ఈ కథ చెప్పారు. చాలా కొత్తగా అనిపించింది. ముఖ్యంగా రవితేజగారి సినిమాలో చేయడం గొప్ప అవకాశం. అందుకే వెంటనే ఓకే అనేశాను. నేను ఓకే అన్నాకూడా లుక్ టెస్ట్ చేసిన తర్వాతే నన్ను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. లొకేషన్‌లో రవితేజ అభిమానిని అయిపోయాను. ఆయన వ్యక్తిత్వం చాలా గొప్పది. పాజిటీవ్ ఎనర్జీతో ఎప్పుడూ సరదాగా ఉంటారు. ఆయన వల్ల షూటింగ్ సరదాగా గడిచిపోయింది' అని కావ్య థాపర్ చెప్పారు. పోలాండ్, లండన్ ఇలా అద్భుతమైన లొకేషన్స్‌లో ఇంటర్నేషనల్ స్థాయిలో చిత్రీకరణ జరిపారని, షూటింగ్ ఓ వెకేషన్‌లాగే సాగిపోయిందని, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలో మరిన్ని సినిమాలు చేయాలనుందని కావ్య ఆశాభావం వ్యక్తం చేసింది.

## అందరూ ఇష్టపడేంత గొప్ప కథ 'మంకీ మ్యాన్'

గుంటూరుజిల్లా తెనాలిలో పుట్టిన తెలుగమ్మాయి శోభిత ధూళిపాళ.. ఉత్తరాది, దక్షిణాది అనే తేడా లేకుండా అన్ని భాషల్లోనూ నటిగా సత్తా చాటుతూ దూసుకుపోతున్న విషయం తెలిసిందే. సినిమాలతోపాటు వెబ్ సిరీస్‌తో కూడా ఆమె బిజీబిజీ. ఇవి చాలవన్నట్టు ఇప్పుడు ఏకంగా హాలీవుడ్‌పై కన్నేసింది ఈ అందాలభామ. ప్రస్తుతం ఆమె ఓ హాలీవుడ్ చిత్రంలో నటిస్తున్నది. సినిమా పేరు 'మంకీ మ్యాన్'. దేవ్ పటేల్ దర్శకుడు. ఇందులో శోభిత ప్రధాన పాత్ర పోషిస్తున్నది. ఇటీవల మీడియాతో తన పాత్ర గురించి శోభిత మాట్లాడింది. 'ఇదో భావోద్వేగపూరితమైన కథ. ఇందులో నటించడంచేత సినిమాపై మరింత గౌరవం పెరిగింది. ఇప్పటివరకూ నా కెరీర్‌లో ఇలాంటి పాత్ర చేయలేదు. నాకెంతో స్ఫూర్తినిచ్చిన పాత్ర ఇది. ఛాలెంజ్‌తో కూడిన పాత్రలు చేయడానికి నేను భయపడను. అందుకే ఈ పాత్రను ఓ అవకాశంగా తీసుకున్నాను' అని చెప్పింది శోభిత. ఇంకా మాట్లాడుతూ 'కథ కొత్తగా ఉంటే భాషతో సంబంధం లేదు. ఏ భాషలోనైనా నటిస్తా. ప్రస్తుతం కొత్త కథలపై, కొత్త పాత్రలపై దృష్టిపెట్టాను. అందులో భాగమే 'మంకీ మ్యాన్'. ఈ సినిమా చిత్రీకరణ విషయంలో దర్శకుడు దేవ్ పటేల్ ప్రతిభను అభినందించకుండా ఉండలేం. హనుమంతుడి స్ఫూర్తిగా పేదలను కాపాడుతూ ముందుకెళ్లే ఓ యువకుడి కథగా 'మంకీ మ్యాన్'ని ఆయన తెరకెక్కించారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ అందరికీ నచ్చింది. సినిమా ఏప్రిల్ 5న విడుదల కానుంది. భూమిపై ఉన్న ప్రతి వ్యక్తీ ఇష్టపడేంత గొప్ప కథ ఇది' అని నమ్మకంగా చెప్పింది శోభిత ధూళిపాళ.





## ప్రేమలో నందనందనా..

విజయ్ దేవరకొండ 'గీతగోవిందం' చిత్రంలో 'ఇంకేం ఇంకేం ఇంకేం కావాలే..' పాట చక్కటి రొమాంటిక్ మెలోడీగా సంగీతప్రియుల్ని ఆకట్టుకున్న విషయం తెలిసిందే. గోపీసుందర్ స్వరపరచిన ఈ పాటను సిధ్‌శ్రీరామ్ ఆలపించగా..అనంత్ శ్రీరామ్ రచన చేశారు. తాజాగా ఇదే కాంబో విజయ్ దేవరకొండ తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'లో ఓ పాట కోసం వర్క్ చేశారు. దిల్‌రాజుశిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 5న విడుదలకానుంది. మృణాల్ ఠాకూర్ కథానాయిక. మంగళవారం నుంచి మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇందులోభాగంగా 'నందనందనా..' అనే లిరికల్ సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. ఈ నెల 7న పూర్తి పాటను రిలీజ్ చేయబోతున్నారు. 'ఇంకేం ఇంకేం కావాలి..' పాట తరహాలోనే 'నందనందనా..' చక్కటి ప్రేమగీతంగా ఆకట్టుకుంటుందని, నాయకానాయికల మధ్య కెమిస్ట్రీ ప్రధానాకర్షణగా నిలుస్తుందని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: కేయూ మోహనన్, సంగీతం: గోపీ సుందర్, రచనదర్శకత్వం: పరశురామ్ పెట్ల.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com